క్లుప్తంగా

పేద విద్యార్థికి ఆర్థిక సహాయం

పుల్లంపేట : ఎస్‌బీవీడీ సభా జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న హర్షవర్ధన్ అనే విద్యార్థికి విభిన్న ప్రతిభావంతుల సంఘం వారు విద్యార్థి బి సతీష్‌కు రూ. 5 వేలు అందించారు.

పెనగలూరులో..

పెనగలూరు : కంబాలకుంట గ్రామంలో పేద విద్యార్థులకు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా రూ. 15 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు జనసేన రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, ఎర్రంశెట్టి హరిబాబు, గొబ్బూరు హరికృష్ణలు తెలిపారు.

ప్రతి ఎకరం ఈ -క్రాప్ బుకింగ్ చేయాలి

రాయచోటిటౌన్ : రైతులు సాగు చేసిన ప్రతి ఎకరం ఈ - క్రాప్ బుకింగ్ చేయించాలని అన్నమయ్య జిల్లా వ్యవసాయశాఖ అధికారి చంద్రనాయక్ ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి సూచించారు. శనివారం స్థానిక జిల్లా వ్యవసాయశాఖ కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. రైతు సాధికార సంస్థ డిమాటెక్ లీడర్ చంద్రశేఖర్, డీపీఎం రామకృష్ణమ రాజు పాల్గొన్నారు.

శావణ శనివారం పూజలు

సంబేపల్లె : మండలంలోని వివిధ గ్రామాలలో కొలువైన శ్రీ వీరాంజనేయస్వామి ఆలయాలలో శ్రావణమాసం మూడవ శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గాలివీడు : స్థానిక బ్రాహ్మణవీధిలో దక్షిణ ముఖంగా వెలసిన అంజన్న స్వామి ఆలయంలో మూడవ శ్రావణ శనివారం సందర్భంగా అర్చకులు ఆనంద్ ఆచార్యులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.

మండెం లక్ష్మీనరసింహ స్వామికి ప్రత్యేక పూజలు

చిన్నమండెం : మండల పరిధిలోని జల్లావాండ్లపల్లె గ్రామం మాండవ్యనది ఒడ్డున ఉన్న శ్రీ మండెం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు.

జామియా మసీదు అధ్యక్షుడిగా అబ్దుల్ ముజీబ్

రైల్వేకోడూరు అర్బన్ : కోడూరు పట్టణంలోని జామియా మసీదు నూతన అధ్యక్షుడిగా అబ్దుల్ ముజీబ్‌ను నియమించినట్లు శనివారం మత పెద్దలు తెలిపారు. ఉపాధ్యక్షుడిగా తయాబ్, కార్యదర్శిగా సాదిక్ బాషా, కోశాధికారిగా అబ్దుల్ రవూఫ్, జాయింట్ సెక్రటరీగా నజీర్‌ను నియమించామన్నారు.

అంగన్వాడీ కార్యకర్తలకు పోషకాహారం కిట్లు పంపిణీ

సిద్దవటం : భాకరాపేట సెక్టార్ పరిధిలో ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తలకు బంగారుపేట అంగన్‌వాడీ సెంటర్‌లో శనివారం పోషకాహార కిట్లను పంపిణీ చేశామని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీవిద్య తెలిపారు. బియ్యం, చిక్కీలు, నూనె, కందిబేడలు, గుడ్లు, పాలు, వైఎస్ఆర్ కిట్లు వంటి పోషకాహార పదార్థాలు ఇచ్చామన్నారు.

104 సేవల ఆకస్మిక తనిఖీ

వీరబల్లె (రాయచోటిటౌన్) : ప్రజల దగ్గరకే వైద్యం నిర్వహణలో భాగంగా 104 వాహన సేవలను అన్నమయ్య జిల్లా వైద్యాధికారి కొండయ్య శనివారం వీరబల్లె, సానిపాయి గ్రామాలలో తనిఖీ చేశారు. రోగులకు అందుతున్న సేవల గురించి తెలుసుకున్నారు.

ఉపాధి హామీపథకం పనులపై సామాజిక తనిఖీ సమావేశం

రామాపురం : నీలకంఠ్రావుపేట గ్రామ సచివాలయంలో శనివారం ఉపాధి హామీ పనులపైన సామాజిక తనిఖీ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీఓ సురేంద్రనాథ్‌రెడ్డి, ఈసీ శ్రీకాంత్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమయాన్ని దుర్వినియోగం చేస్తే భవిష్యత్తు అంధకారమే

రాజంపేట టౌన్ : విద్యార్థులు సమయాన్ని దుర్వినియోగం చేసుకుంటే భవిష్యత్తు అంధకారం అవుతుందని రాజంపేట సెకండ్ క్లాస్ స్పెషల్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ పసుపులేటి శంకర్ తెలిపారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం స్టెప్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై నిర్వహించిన అవగాహన సదస్సుకు మెజిస్ట్రేట్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్టెప్ మేనేజర్ సుబ్బరాయుడు మాటాడారు. ఫిజికల్ డైరెక్టర్ మేజర్ విజయభాస్కర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

వేరుశనగ రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

లక్కిరెడ్డిపల్లి : వేరుశనగ పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని జిల్లా రైతు సంఘం కార్యదర్శి సిరిపురి రామచంద్ర డిమాండ్ చేశారు. శనివారం లక్కిరెడ్డిపల్లి మండలం, బూడిద కుంటపల్లి గ్రామం పరిధిలోని వ్యవసాయ పొలాలను పరిశీలించారు.

రైతు భరోసా కేంద్రం ఆకస్మిక తనిఖీ

సిద్దవటం : బొగ్గిడివారిపల్లె రైతు భరోసా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశామని బద్వేల్ సహాయ వ్యవసాయ సంచాలకుడు ఎం. నాగరాజ తెలిపారు. పంటలు సాగు చేసిన ప్రతి రైతు ఈ- పంటను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలన్నారు.

తెలుగు ప్రజల గుండెచప్పుడు వైఎస్సార్

- వైఎస్ఆర్‌కు భారతరత్న ఇవ్వాలి
- ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి

రాజంపేట, రాయచోటి, రైల్వేకోడూరు నియోజకవర్గాల్లో శనివారం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. అన్ని చోట్ల ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మరికొన్ని చోట్ల అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలు, పలువురు ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రాయచోటి అర్బన్ : తెలుగుప్రజల గుండెచప్పుడు మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని వైఎస్సార్‌సీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని వైఎస్ఆర్ విగ్రహాలకు ఆయన పార్టీ నేతలు, కార్యకర్తలతో కలసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ సంక్షేమానికి కొత్తభాష్యం చెబుతూ, అభివృద్ధిని పరుగులు పెట్టిస్తూ రామరాజ్యాన్ని తలపించేలా వైఎస్ఆర్ పాలన సాగిందన్నారు. తన ప్రజారంజక పాలనలో అన్నివర్గాల ప్రజల హృదయాల్లో గూడుకట్టుకున్న గొప్పనేత వైఎస్ఆర్ అన్నారు. ఆ మహానేతకు భారతరత్న బిరుదు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. తండ్రి బాటలో సీఎం వైఎస్ జగన్ మంచిపరిపాలన అందిస్తున్నారని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు.

పేదలకు అన్నదానం, రోగులకు పండ్లు పంపిణీ

రాయచోటి మున్సిపల్ చైర్మన్ చిల్లీస్ ఫయాజ్‌బాషా ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, వైఎస్సార్‌సీపీ మైనార్టీనేత మహమ్మద్‌ఖాన్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదానం కార్యక్రమాల్లో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో వైద్యులు మహేశ్వరరాజు, కోటేశ్వరమ్మ, భాస్కర రెడ్డి, రియాజ్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజుర్ రహిమాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, వైస్‌చైర్మన్ తబ్రేజ్ ఖాన్, సివిల్ సప్లయ్స్ స్టేట్ డైరెక్టర్ పోలు సుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌కు మరణం అనేది లేదు

రామాపురం : మరపురాని మహానేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని, ఆయనకు మరణం లేదని మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ అయన మరణించి 14 యేళ్లు కావస్తున్నా తెలుగు ప్రజల స్మృతిపథంలో మాత్రం ఇంకా నిలిచే ఉన్నారన్నారు. జెడ్పీటీసీ వెంకటరమణ, సూరం వెంకటసుబ్బారెడ్డి, సర్పంచ్ నాగభూషన్‌రెడ్డి, వెంకటరెడ్డి, మల్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు పెద్దిరెడ్డి, వడ్డెర సంఘం డైరెక్టర్ తిరుపతి ఆంజనేయులు, పెంచలరెడ్డి, వైస్ ఎంపీపీ గడికోట ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కుమ్మరపల్లె గ్రామ సచివాలయంలో వైఎస్సార్ విగ్రహానికి కుమ్మరపల్లె గ్రామసర్పంచ్ ముక్కోటి భారతమ్మ, సచివాలయం ఉద్యోగులు, వలంటీర్లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



వైఎస్ఆర్ విగ్రహం వద్ద పార్టీ నేతలతో కలిసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



రామాపురం : వైఎస్సార్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి



సంబేపల్లెలో వైఎస్ఆర్ వర్ధంతిని నిర్వహించిన నాయకులు, కార్యకర్తలు



రామాపురం : కుమ్మరపల్లె గ్రామ సచివాలయంలో వైఎస్సార్ విగ్రహానికి సర్పంచ్ భారతమ్మ నివాళి



చిన్నమండెంలో వైఎస్ఆర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న జెడ్పీ మాజీ వైస్‌చైర్మన్ దేవనాథరెడ్డి



లక్కిరెడ్డిపల్లె : వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

సంక్షేమ రథసారథి వైఎస్ఆర్

చిన్నమండెం : దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి సంక్షేమ రథసారథి అని జెడ్పీ మాజీ వైస్‌చైర్మన్ దేవనాథరెడ్డి పేర్కొన్నారు. చిన్నమండెంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఏజాస్‌అలీఖాన్, కోఆప్షన్ మెంబర్ గౌస్‌సాబ్, ఎంపీటీసీలు రమేష్, వెంకటప్పనాయుడు, రెడ్డప్ప, గంగులయ్య, సర్పంచులు నజీర్‌అహ్మద్, జగన్నాథరెడ్డి, దామోదర్, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

సంబేపల్లెలో..

సంబేపల్లె : మండలంలోని దేవపట్ల, గుట్టపల్లె, సంబేపల్లెలోని వైఎస్ఆర్ విగ్రహాలకు మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి, స్థానిక నాయకులు చిదంబరంరెడ్డి, వి.వి ప్రతాప్‌రెడ్డిలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ వడ్డి వెంకటరమణారెడ్డి, మండల వైస్ ఎంపీపీ రవీంద్రనాయుడు, సర్పంచ్ రామచంద్ర, ఎంపీటీసీ భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

గాలివీడులో..

గాలివీడు : మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఆయా గ్రామ నాయకుల ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామాలకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదల గుండెల్లో చెరగని ముద్ర

లక్కిరెడ్డిపల్లి : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పేద ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షుడు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీపీ అంబా బత్తిన రెడ్డయ్య, మండల ఉపాధ్యక్షుడు సమరసింహారెడ్డి, మండల కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ అమీర్‌లు కొనియాడారు. స్థానిక మూడు రోడ్ల కూడలిలోని వైఎస్సార్ విగ్రహానికి గజమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గంగమ్మ ఆలయ చైర్మన్ నరసింహారెడ్డి, సర్పంచ్‌లు వెంకటనారాయణ రెడ్డి, గడ్డం కళ్యాణి ప్రభాకర్ రెడ్డి, రమణయ్య, ఉపసర్పంచ్ రాజారెడ్డి, సంజీవరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు దస్తగిరి, లక్ష్మీనారాయణ, జగన్ మోహన్ రెడ్డి, శంకర్ నాయుడు, మాజీ సర్పంచ్ దుర్గయ్య, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు అహ్మద్ బాషా, మైనార్టీ నాయకుడు చాంద్‌బాషా పాల్గొన్నారు.

న్యాయవాదుల ఆధ్వర్యంలో..

రాయచోటిటౌన్ : ఆర్టీసీ బస్టాండ్‌కు ఎదురుగా ఉన్న వైఎస్సార్ విగ్రహానికి న్యాయవాదులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైఎస్సార్‌సీపీ లీగల్‌సెల్ ప్రెసిడెంట్ వీసీ రెడ్డప్పరెడ్డి, ఏపీపీ జగన్‌మోహన్‌రెడ్డి, సభ్యులు బి. నరసంహారెడ్డి, పి. రెడ్డిబాషా, ఎస్ఎండీ తాహీర్, డి. రామ్‌కుమార్, డి. వాసు, యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల ప్రదాత వైఎస్సార్

వీరబల్లె (రాయచోటిటౌన్) : సంక్షేమ పథకాల ప్రదాత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని వీరబల్లె ఎంపీపీ రాజేంద్రనాథరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో వైఎస్సార్ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

మరపురాని మహానేత వైఎస్సార్



రాజంపేట రూరల్: వైఎస్సార్ చిత్ర పటానికి జెడ్పీ చైర్మన్ ఆకేపాటి నివాళి



రాజంపేట రూరల్: ఎమ్మెల్యే మేడా తదితరులు వైఎస్సార్‌కు నివాళి దృశ్యం

రాజంపేట రూరల్ : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజల గుండెల్లో మరుపురాని మహానేతగా నాటుకు పోయారని జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని ఆకేపాడులో ఆకేపాటి ఎస్టేట్‌లో జరిగిన వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమంలో తొలుత వైఎస్సార్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ వల్లూరు రమేష్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు కె.శ్రీహరి, జబ్బిరెడ్డి వెంకటరెడ్డి, నరసయ్య, శంకర్‌యాదవ్ తదతరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌ను మరిపిస్తున్న సీఎం జగన్

- ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి

రాజంపేట రూరల్ : దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 14వ వర్ధంతిని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. పట్టణంలోని పాతబస్టాండు, ఆర్టీసీ బస్టాండ్‌ల వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు శనివారం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు ఆకేపాటి అనిల్‌కుమార్‌రెడ్డి, నాయకులతో కలిసి గజ మాలలు వేసి ఎమ్మెల్యే మేడా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉదయం అల్పాహారం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డిని మరిపించే విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జనరంజక పాలన చేస్తున్నారని కొనియాడారు. ఈ వేడుకలలో వైఎస్సార్‌సీపీ వివిధ విభాగాల కన్వీనర్లు పాల్గొన్నారు.

మేడా భవన్‌లో...

మేడా భవన్‌లో వైఎస్సార్ 14వ వర్ధంతి సందర్భంగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి నిలువెత్తు చిత్రపటానికి వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ వివిధ విభాగాల కన్వీనర్లు పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో నిలిచిన ఏకైక నాయకుడు వైఎస్సార్

ఒంటిమిట్ట : ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన ఏకైక నాయకుడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అని రాష్ట్ర గిడ్డంగుల శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు గజ్జల శ్రీనివాసులరెడ్డి అన్నారు. ఒంటిమిట్టలో దుర్గమ్మ గుడి వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పాలభిషేకం చేసి, గజమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పెన్నపేరూరు ఎంపీటీసీ ముమ్మడి నారాయణరెడ్డి, సర్పంచులు లక్ష్మీనారాయణరెడ్డి, మేరువ శివనారాయణ, వైఎస్సార్‌సీపీ నాయకులు ఆకేపాటి శివారెడ్డి, పన్నెల చంద్ర, గురుమోహన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

నందలూరులో..

నందలూరు (రాజంపేట) : నందలూరులో మండల పార్టీ అధ్యక్షుడు అన్నం నాగేంద్ర ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎంపీపీ మేడా విజయ్ భాస్కర్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని వైఎస్సార్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గడికోట ఉషాసుబ్బారెడ్డి, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ జంబు సూర్యనారాయణ, మండల ఉపాధ్యక్షుడు అనుదీప్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గొబ్బిళ్ల త్రినాథ్, మాజీ ఎంపీపీ లక్ష్మీనరసయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పి.మాధవి, జిల్లా వక్ఫ్‌బోర్డు సెక్రటరీ సయ్యద్ అమీర్, పార్టీ నాయకులు నడివీధి సుధాకర్, అరిగెల సౌమిత్రి, నాయకులు నరసింహారెడ్డి, నాగసుబ్బయ్య, మున్వర్ బాషా, గుణాయాదవ్, నవాబ్, తదితరులు పాల్గొన్నారు.

సిద్దవటంలో..

సిద్దవటం : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డికి వైఎస్సార్‌సీపీ మండల నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. భాకరాపేట మూడు రోడ్ల కూడలిలో ఉన్న వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూల మాలలు వేశారు. అనంతరం శ్రీ పరమాత్మా సేవా వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్లు, బిస్కెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు ఉపాసి శ్రీకాంత్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నీలకంఠారెడ్డి, రైతు విభాగం మండల కన్వీనర్ పల్లె సుబ్బరామిరెడ్డి, యూత్ కన్వీనర్ క్రిష్ణచైతన్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏకుల రాజేశ్వరిరెడ్డి, ఎంపీటీసీ చంద్రశేఖర్‌రెడ్డి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ గోపాలస్వామి, కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్‌నూర్, వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శులు కె.వి. సుబ్బారెడ్డి, వావిళ్ల శ్రీనివాసులరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



ఒంటిమిట్టలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న నాయకులు



నందలూరులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎంపీపీ మేడా విజయ్ భాస్కర్ రెడ్డి



సిద్దవటంభాకరాపేటలో వైఎస్ఆర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

తెలుగువారి ఆత్మబంధువు

రైల్వేకోడూరు : వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా కోడూరు పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శనివారం ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి, అనంతరం టోల్‌గేట్ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసి చిరస్థాయిగా నిలిచిన మన ప్రియతమ తెలుగువారి ఆత్మబంధువు వైఎస్సార్ అన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలను పేదలకు వరంగా అందజేసిన గొప్ప మహనీయుడు, పేద ప్రజల ప్రాణాలకు తన ప్రాణం అడ్డువేసి 108 ద్వారా అత్యవసర వైద్య సేవలు అందించారన్నారు. ఎంతో మంది నిరుపేదలకు ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యాన్ని అందించి పేదల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ధ్వజారెడ్డి, జిల్లా కోఆప్షన్ మెంబర్ వైఎస్ అన్వర్‌బాషా, మండల నాగేంద్ర, సిహెచ్.రమేష్, తోట శివసాయి, శివారెడ్డి, బండారు మల్లి, సుబ్బరాయుడు, బత్తల సుబ్రమణ్యం, క్రిష్ణారెడ్డి, శ్రీనివాసులరెడ్డి, కరీముల్లా, తదితరులు పాల్గొన్నారు.

ఓబులవారిపల్లె : చిన్నఓరంపాడు అడ్డరోడ్డు వద్ద వైఎస్సార్ విగ్రహానికి ఏపీ టీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్ రెడ్డి నాయకులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముక్కా రమేష్ కుమార్ రెడ్డి, సర్పంచ్‌లు జరుగునారాయణ రెడ్డి, పోలి పాపిరెడ్డి, గద్దె సిద్దమ్మ, సీనియర్ నాయకులు పున్నాటి రామసుబ్బారెడ్డి, గంగిరెడ్డి, సి.దుర్గారెడ్డి, చొప్పా శివశంకర్ రెడ్డి, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

మనుషుల్లో దేవుడు వైఎస్సార్

చిట్వేలి : రాష్ట్రంలో ప్రజాహిత పాలన సాగించి అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలను అందించి అందరి హృదయాలలో సుస్థిరస్థానం పొందిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి మనుషుల్లో దేవుడయ్యారని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు ఎల్‌వీ మోహన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ టంగుటూరు చంద్ర, కో-ఆప్షన్ సభ్యుడు అన్వర్ బాషా, సర్పంచ్‌లు బాలు, ప్రసాద్ రెడ్డి, పెంచల్ రెడ్డి, ఎంపీటీసీలు గుండయ్య, శ్రీను, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

పెనగలూరులో..

పెనగలూరు : పెనగలూరు సర్కిల్‌లో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి జెడ్పీటీసీ సభ్యుడు సుబ్బరాయుడు ఆధ్వర్యంలో గజమాల వేసి నివాళులర్పించారు. మండల కో-ఆప్షన్ మెంబర్ మాబాషా (లాడెన్), వైఎస్సార్‌సీపీ యువనాయకులు ఆకుల చిన్న, సురేష్ రెడ్డి, గొనేని సుబ్బానాయుడు తదితరులు పాల్గొన్నారు.



వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రభుత్వవిప్



చిట్వేలి : వైఎస్సార్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



పెనగలూరులో వైఎస్సార్ విగ్రహానికి గజమాల వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం



పుల్లంపేట: వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎంపీపీ ముద్దా బాబుల్ రెడ్డి



ఓబులవారిపల్లె: వైఎస్సార్ విగ్రహం వద్ద ఏపీ టీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్ రెడ్డి

పుల్లంపేటలో..

పుల్లంపేట : పుల్లంపేట బైపాస్‌లోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద ఎంపీపీ ముద్దా బాబుల్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి జరిపారు. అనంతరం పలువురు పేదలకు పండ్లు పంపిణీ చేశారు. మండల కన్వీనర్ ముస్తాక్, కుమార్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, పార్థసారథి, ఆలం చెంగయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వానికి అండగా నిలుద్దాం

- గడపగడపకు మన ప్రభుత్వంలో ప్రభుత్వవిప్ కొరముట్ల

రైల్వేకోడూరు : సంక్షేమ ప్రభుత్వానికి ప్రతి ఒక్కరం అండగా నిలుద్దామని ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఓబనపల్లి-1 సచివాలయ పరిధిలోని సింగిరివారిపల్లె, గండంవారిపల్లె గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఇంటింటికి వెళ్లి నాలుగేళ్లుగా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, అమలుచేస్తున్న పథకాలను వివరించారు. ఈ క్రమంలో పలువురు అయన దృష్టికి తీసుకువచ్చిన సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు.

చంద్రబాబు పాచికలు ఒక పారవు..

చంద్రబాబు అసత్యాలను ప్రచారం చేస్తే నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరని, ఆయన పాచికలు ఇక పారవని ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. సీఎం జగనన్న మేనిఫెస్టోలో పెట్టిన ప్రతి అంశాన్ని నెరవేరుస్తూ ఇప్పటికే 99శాతం అంశాలను పూర్తిచేశారన్నారు. రాష్ట్రంలో అవినీతి రహిత పాలన అందిస్తున్నారని చెప్పారు. జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఏపీటీడీసీ డైరెక్టర్ నాగేంద్ర, మార్కెట్ కమిటీచైర్మన్ సుబ్బరామరాజు, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్‌రాజు, జెడ్పీటీసీ రత్నమ్మ, పట్టణ అధ్యక్షుడు సిహెచ్. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

లక్కిరెడ్డిపల్లి : ఆదివారం నుంచి ఐదురోజులపాటు లక్కిరెడ్డిపల్లి మండలంలోని పాలెం గొల్లపల్లె, బియ్యగుడి, కస్తూరిరాజుగారిపల్లె, మద్దిరేవుల, కాకులవరం గ్రామాలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరగనుంది. మండలంలోని ప్రజా ప్రతినిధులు, మండలస్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొని విజయవంతం చేయాలని అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షుడు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, జెడ్పీటీసీ రమాదేవి, మాజీ ఎంపీపీ అంబాబత్తిన రెడ్డయ్యలు తెలిపారు.

అసంఘటిత కార్మికులు గుర్తింపు కార్డులు పొందండి

రాయచోటిటౌన్ : అసంఘటిత కార్మికులు తప్పకుండా గుర్తింపు కార్డులు పొంది ఉండాలని రాయచోటి ఏడీజే కృష్ణన్ కుట్టి అన్నారు. శనివారం రాయచోటి పట్టణంలోని బాలకార్మికుల నివారణ కార్యాలయంలో అసంఘటిత కార్మిక సంఘాల నాయకులతో ఇన్‌చార్జి కమిషనర్ డీబీ రంగరాజ్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై కార్మిక సంఘాల నాయకులకు చట్టాలపై అవగాహన కల్పించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికుడు తప్పకుండా గుర్తింపు కార్డులను పొంది ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు బత్తల వెంకటరమణ, కార్యదర్శి హుస్సేన్, సభ్యుడు నాగేశ్వర్, ఎలక్ట్రికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అస్లాం, కార్యదర్శి షాజహాన్, సభ్యుడు శివ తదితరులు పాల్గొన్నారు.

ఉర్దూ భాషాభివృద్ధికి కృషి చేయండి

రాయచోటి అర్బన్ : ఉర్దూ భాషాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్‌కలీమ్ అన్నారు. శనివారం స్థానిక ఉర్దూ అకాడమీ కంప్యూటర్ శిక్షణ కేంద్రంలో రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఉర్దూ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో కంప్యూటర్ శిక్షణా తరగతులను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ భారతదేశంలో పుట్టి ప్రపంచ వ్యాప్తంగా విస్తరించిన ఉర్దూ భాషను కాపాడు కోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి ఇమ్రాన్, స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డీఎస్‌డీఓ హరిక్రిష్ణ, గ్రంథాలయం అధికారి కరీం పాషా, సీటీసీ ఇన్‌చార్జి దర్బార్ బేగం, రూటా రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్‌ఖాన్, వైఎస్సార్‌సీపీ నాయకుడు ఇర్ఫాన్, రోటరీ అసిస్టెంట్ గవర్నర్ రియాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.